

# PFBI Insights

**MAY, 2021**

< Back

Share on

Share | Tweet

నిపుణీకరణ అంటే నిపుణుల చేత నిర్వహింపబడటం. దానర్ధం బయటినించి కుటుంబేతర అధికారుల చేతుల్లో వ్యాపార నిర్వహణ (పెత్తనం) పెట్టటమేనా? కుటుంబయజమానులు నిర్వహణలో ఉంటూ, నైపురీకరణ ప్రవేశపెట్టవచ్చు. అయితే వ్యాపారంలో పనిచేస్తున్న బంధువులకి పక్షపాత పద్ధతిలో పదోన్నతులు కల్పిస్తూ, నిపుణ సంస్థ గా ఉండవచ్చా?

కేంబ్రిజ్ కుటుంబ సంస్థ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు ఐన ప్రొఫెసర్ జాన్ డేవిస్ అభిప్రాయం ప్రకారం ప్రపంచంలో పారిశ్రామిక నాయకులు చాలా మంది తమ కుటుంబ కంపెనీలు సరైన పద్ధతుల్లో నడిపిస్తున్నారు. ఆ కంపెనీలు నైపుణికరణకి మంచి ఉదాహరణలు.

కుటుంబ యజమానులు,వ్యాపార నాయకులు, ధర్మ కతృత్వ భావం కలవాళ్ళూ, ఉత్తమమైన పనితీరుని నిజాయితీని ప్రోత్సహిస్తూంటే అది నిపుణుల నిర్వహణకి సూచన.

నిపుణులచేత నిర్వహింపబడే వ్యాపారంలో అత్యుత్తమ పనితీరు, ఉన్నత ప్రమాణాలు, విలువలు, ఎప్పుడూ ఒకే తీరుగా, నిలకడగా ఉంటాయి. ఒకవేళ కుటుంబసభ్యులు కూడా బయటి నించి వచ్చిన కుటుంబేతర నిపుణులతో సమానంగా అర్హతలు, నాయకత్వ లక్షణాలు కలిగి ఉంటే పక్షపాత వైఖరి అని వెరచి కుటుంబసభ్యులని పక్కన పెట్టక్కరలేదు. కుటుంబసభ్యులు వ్యాపారంలో పనిచేస్తూ తమమ పనితీరుని నైపుణ్య స్థాయిని పెంపొదించుకుంటారు.

వ్యాపారసంస్థ స్థాయి పెరుగుతూ పోతుంటే కొత్తగ చేరే వారి సంఖ్య, తరాల వారీగా వ్యాపారంలో పెరుగుతారు . అందుకని బయటనించి నిపుణులని నియమించు కోవటం వలన వ్యాపారం దీర్ఘకాలంగా మనగలగటం పోటీనీ నిలదొక్కుకోవటం జరుగుతుంది.

**బయటనినించి నిపుణుల నియామకం కోసం కొన్ని సూచనలు**

కుటుంబ భవిష్యత్ దృశ్యం, విలువలు, గమ్యాలు వ్యాపారంతో సంబంధిత వ్యక్తులకు సంస్థలకు stakeholders కి తరచు తెలియ పరచాలి. అంటే వినియోగదారులు, సరఫరా దారులు, ఉద్యోగస్తులు, వాటాదారులకి.ఆవిధంగా వారి అకాంక్షలని సమన్వయ పరచవచ్చు.

కుటుంబ సభ్యులు క్రమశిక్షణ, నిబద్ధత తో ప్రవర్తించాలి.

పని నిర్వహణ కొరకు విధి విధానాలు నెలకొలపాలి. దీనివలన సత్వర నిర్ణయ పద్ధతి అధికార వర్గానికి అధికృత విధానం నెలకొంటుంది.

కంపెనీ బోర్డ్ నెలకొల్పాలి. అందులో బయటవారిని స్వతంత్ర నిర్దేశకులని చేర్చుకోవలి. దీని వలన కంపెనీలో సమర్ధత పెరుగుతుంది. మంచి పని సంస్కృతి ఏర్పడుతుంది.

ప్రతిభ అధారంగాను నిష్పక్ష పాతమైన న్యాయ పద్ధతిలో విధానాలు రూపొందించుకోవాలి

## About the Writer



S.V.M. Sastry

Sri S.V.M. Sastry, now working as Senior Consultant in Parampara Family Business Institute (PFBI) was a retired General Manager of State Bank of Hyderabad. After retirement, he joined GMR group in 2004. He was instrumental in setting up Family Office which functioned as nodal point for conducting family meetings to shape the Family Constitution, the first version of which was signed by GMR Family in 2007. There after he worked with leading legal experts to create Trusts in the names of the four family branches which were given 25% of ownership share each.